క్లుప్తంగా

బాక్సింగ్ క్రీడాకారులకు సాయం



క్రీడాకారును అభినందిస్తున్న సభ్యులు

శ్రీకాకుళం అర్బన్/శ్రీకాకుళం: క్రీడా రంగంలో శ్రీకాకుళం జిల్లాకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని కోరుతూ వాకర్స్‌క్లబ్ ప్రతినిధులు, వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ జి.ఇందిరా ప్రసాద్ సారథ్యంలో బాక్సింగ్ క్రీడాకారులకు రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. మంగళవారం శ్రీకాకుళం ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో జరిగిన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన పోటీల్లో చాంపియన్స్‌గా నిలిచిన బాక్సింగ్ క్రీడాకారులకు అభినందించారు. కార్యక్రమంలో స్టార్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు శాసపు జోగినాయుడు, కార్యదర్శి గోలి సంతోష్‌కుమార్, కోశాధికారి బి.దేవీప్రసాద్, మాజీ గవర్నర్లు మెట్ట ధనుంజయ, కూన వెంకటరమణమూర్తి, పి.జి.గుప్త తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో క్రీడాకారుల ప్రతిభ



పతకాలు అందుకున్న క్రీడాకారులు

శ్రీకాకుళం న్యూకాలనీ: నగరంలోని మహాలక్ష్మి నగర్ కాలనీలో కెన్యూరియో కరాటే శిక్షణా సంస్థకు చెందిన క్రీడాకారులు పతకాలతో మెరిశారు. రామచంద్రాపురం వేదికగా ఈ నెల 20న జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో జిల్లా నుంచి 23 మంది ప్రాతినిధ్యం వహించగా.. 46 పతకాలతో మోత మోగించారు. ఇందులో 19 బంగారు, 16 రజతాలు, మరో 11 కాంస్య పతకాలు ఉన్నాయి. వీరిని కరాటే సంస్థ చీఫ్ కోచ్ రెడ్డి ఢిల్లేశ్వరరావు, శ్రీచైతన్య పాఠశాల ప్రతినిధులు మంగళవారంఅభినందించారు.

కొత్త ఓటర్ల నమోదుకు అవకాశం



మాట్లాడుతున్న ఆర్డీవో రంగయ్య

శ్రీకాకుళం రూరల్: నవంబరు 26, డిసెంబరు 2, 3, 9 తేదీల్లో కొత్త ఓటర్లను నమోదు చేసుకునేందుకు మరో అవకాశం కల్పించినట్లు రెవెన్యూ డివిజనల్ అధికారి రంగయ్య తెలిపారు. మంగళవారం శ్రీకాకుళం తహసీల్దారు కార్యాలయంలో పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద బీఎల్వోలు అందుబాటులో ఉంటారని, ఎవరైనా ఓటుహక్కు నమోదు చేసేకోకపోతే ఈ అవకాశం వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసిల్దారు వెంకటరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి

శ్రీకాకుళం అర్బన్: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేద్దామని డీసీసీ అధ్యక్షుడు పేడాడ పరమేశ్వరరావు అన్నారు. శ్రీకాకుళంలోని ఇందిర విజ్ఞాన్‌భవన్‌లో బుధవారం శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గం కో–ఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం గార మండలం నూతన అధ్యక్షులుగా అంబటి దాలినాయుడుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శులు సనపల అన్నాజీ రావు, పైడి నాగభూషణరావు, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు దేశళ్ల గోవిందమల్లిబాబు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రెల్ల సురేష్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు కె.వి.ఎల్.ఎస్.ఈశ్వరి, జిల్లా దళిత విభాగం అధ్యక్షులు తెంబూరు మధుసూదనరావు, జి.ఎల్.తులసి, అంబటి రాజారావు పాల్గొన్నారు.

విజయగణపతికి అభిషేకాలు

శ్రీకాకుళం కల్చరల్: పాలకొండ రోడ్డులోని విజయగణపతి ఆలయంలో మంగళవారం స్వామివారికి కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు పెంట శ్రీధర్‌శర్మ, సూర్యనగేష్ శర్మల ఆధ్వర్యంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు.

రేపు ట్రాఫిక్ మళ్లింపు

శ్రీకాకుళం క్రైమ్ : ఈ నెల 23న విశాఖలో వైఎస్ఆర్ క్రికెట్ స్టేడియంలో జరగబోయే భారత్, ఆస్ట్రేలియా టీ–20 మ్యాచ్ సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు ఉంటుందని విశాఖ ట్రాఫిక్ పోలీసులు ప్రకటన విడుదల చేశారు. శ్రీకాకుళం వాహనాలకు ఇది వర్తిస్తుందన్నారు.

- బస్సులు, ఇతర కమర్షియల్ వాహనాలు ఆనందపురం దాటాక మారికవలస వద్ద ఎడమవైపు తిరిగి జురాంగ్ జంక్షన్ మీదుగా తిమ్మాపురం చేరి కుడివైపు తిరిగి బీచ్ రోడ్డు గుండా ప్రయాణించి రుషికొండ, సాగర్‌నగర్, జోడిగుడ్లపాలెం మీదుగా వెళ్లాలి.
- కార్లు, ద్విచక్రవాహనాలు, ఆటోలు కార్‌షెడ్డు ముందు పెప్సీ కటింగ్ గుండా మిధులాపురి కాలనీ మీదుగా ఎంవీవీ సిటీ వెనుకగా వెళ్లి లాకాలేజీ రోడ్డు మీదుగా ఎన్‌హెచ్–16 చేరుకుని నగరంలోకి వెళ్లాలి. లా కాలేజీ రోడ్డు నుంచి పనోరమ హిల్స్ మీదుగా రుషికొండ మీదుగా నగరంలోకి వెవెళ్లవచ్చు.
- విశాఖ నుంచి శ్రీకాకుళం వైపు వెళ్లే బస్సులు, కమర్షియల్ వాహనాలు హనుమంతవాక నుంచి ఎడమవైపు తిరిగి అడవివరం మీదుగా ఆనందపురం వెళ్లవచ్చు. హనుమంతవాక జంక్షన్ లేదా విశాఖ వ్యాలీ జంక్షన్ లేదా ఎండాడ జంక్షన్ వద్ద కుడివైపు తిరిగి బీచ్‌రోడ్డు గుండా తిమ్మాపురం వద్ద ఎడమవైపు తిరిగి మారికవలస వద్ద ఎన్‌హెచ్–16పైకి చేరుకోవచ్చు.

తిరువీధుల మెరసీ దేవదేవుడు!



నగరంలో వేంకటేశ్వరస్వామి రథం ఊరేగింపులో పాల్గొన్న మహిళలు

- శ్రీకాకుళం నగరంలో వేంకటేశ్వర స్వామి వైభవ యాత్ర
- ఆకట్టుకున్న సత్యసాయి భక్తుల పల్లకీసేవ

శ్రీకాకుళం కల్చరల్: నగరంలో మంగళవారం ఆధ్యాత్మిక వెల్లివిరిసింది. ఓవైపు విజన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేంకటేశ్వరస్వామి వైభవ యాత్ర.. మరోవైపు సత్యసాయి జన్మదిన వేడుకల సందర్భంగా పల్లకీసేవలు ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీకాకుళానికి చెందిన వేంకటేశ్వర భక్తి మండలి సహకారంతో ప్రారంభమైన రథయాత్ర అరసవల్లి రోడ్డులోని శ్రీరమ్యాతిరుమల వద్ద ఆగడంతో భక్తులంతా స్వామివారిని దర్శించుకరున్నారు. ఈ సందర్భంగా యాత్ర నిర్వాహకులు సుందర్‌సింగ్ మాట్లాడుతూ సెప్టెంబరు 26న తిరుమల నుంచి యాత్ర ప్రారంభమైందన్నారు. మొత్తంగా 500 దేవాలయాలను సందర్శిస్తామని చెప్పారు.

- సత్యసాయి జన్మదిన వేడుకల సందర్భంగా ఏపీహెచ్‌బీ కాలనీలోని సత్యం, శివం, సుందరం మందిరం యువకుల ఆధ్వరంలో పల్లకీ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సాయి నామ స్మరణ మారుమోగింది. న్యూకాలనీ చిన్నపుట్టపర్తి మందిర్‌లో యువకులు, బాలవికాస్ చిన్నారుల ఆధ్వర్యంలో బాబా సంకీర్తనలు ఆలపించారు.
- అరసవల్లి శాంతి క్షేత్రంలోని సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో పల్లకీ సేవ ఘనంగా నిర్వహించారు. కోలాటం, చెక్క భజనలు ఆకట్టుకున్నాయి.



ఏపీహెచ్‌బీ కాలనీ సాయి మందిరం ఆధ్వర్యంలో పల్లకీసేవ



న్యూకాలనీలో సత్యసాయి నామ సంకీర్తన



కోలాటం చేస్తున్న బృందం



సత్యసాయి పల్లకీసేవ నిర్వహిస్తున్న భక్తులు

రోబోటిక్స్, కోడింగ్‌పై అవగాహన పెంచుకోవాలి

శ్రీకాకుళం న్యూకాలనీ:

విద్యార్థులు రోబోటిక్స్, కోడింగ్, డీకోడింగ్ అంశాలపై అవగాహన పెంచుకోవాలని అమెరికా డిఫెన్స్ విభాగం ఉద్యోగి, శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల పూర్వ విద్యార్థి డాక్టర్ నేమాన వెంకట సత్యనారాయణ అన్నారు. మంగళవారం శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేఖ అధ్యక్షతన 'డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ నెల 30 నుంచి కళాశాల విద్యార్థులకు 'ఫండమెంటల్స్ ఆఫ్ కోడింగ్ అండ్ డీకోడింగ్' అనే అంశంపై ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సును ప్రారంభిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఫిజిక్స్ హెచ్‌వోడీ ఎం.వి.సత్యనారాయణ, డాక్టర్ జీవీఎస్ జైపాల్‌రావు, రెడ్డి రవికుమార్, బి.మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ నేమాన వెంకట సత్యనారాయణ

నిబంధనలు పాటించకుంటే చర్యలు


శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ)/అరసవల్లి:

నిర్మాణాల్లో నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ జయరామ్ అన్నారు. శ్రీకాకుళం కార్పొరేషన్‌తో పాటు ఇచ్ఛాపురం, పలాస మున్సిపాలిటీల్లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు, నిర్మాణాలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. అరసవల్లిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పార్కు నిర్మాణ పనులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అంతకుముందు ఆదిత్యున్ని దర్శించుకున్నారు. కార్యక్రమంలో కమిషనర్ చల్ల ఓబులేసు, ఏసీపీ–1, 2 రమణమూర్తి, హరిబాబు, టీపీఓ ఉమామహేశ్వరరావు, వార్డు ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు.



అరసవల్లిలో పార్కును పరిశీలిస్తున్న ఆర్‌డీ జయరామ్

వేంకటేశ్వరస్వామికి లక్ష తులసీదళార్చన



స్వామివారికి లక్ష తులసీ దళాలతో పూజలు

శ్రీకాకుళం కల్చరల్:

స్థానిక గుజరాతిపేటలో ఉత్తరాంధ్ర తిరుమల కొండగా పేరుపొందిన నారాయణ తిరుమల కొండపై వెలసిన వేంకటేశ్వరుని ఆలయంలో మంగళవారం లక్ష తులసీదళార్చన పూజలు ఘనంగా నిర్వహించారు. అర్చకులు గురుగుబెల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో భక్తుల గోత్రనామాలతో అర్చనలు చేయించారు. పదిరోజుల పాటు శ్రీవారికి తులసీదళాలతో పూజలు జరుగుతాయని తెలిపారు. వేంకటరామానుజ సేవాదళం ఆధ్వర్యంలో సామూహిక విష్ణు సహస్రనామ పారాయణ కూడా నిర్వహించారు.

చిన్నారులకు భగవద్గీత పోటీలు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని బొంతావారి వీధిలో శ్రీకృష్ణార్జున మందిరంలో డిసెంబరు 23న గీతా జయంతి సందర్భంగా భగవద్గీత పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. గీతలోని 12, 15 అధ్యాయాలపై 7నుంచి 12 ఏళ్లలోపు జరిగే ఈ పోటీలకు బాలబాలికలు హాజరుకావచ్చని పేర్కొన్నారు. 9441072762 నంబరుకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

సంక్షేమానికి పెద్దపీట

వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని పలు గ్రామాల్లో మంగళవారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు వివరించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరాలు తెలిపే డిస్‌ప్లే బోర్డులను గ్రామ సచివాలయాల వద్ద ఆవిష్కరించారు. గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగుర వేశారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు వివరించారు.

– సాక్షి నెట్‌వర్క్



రణస్థలం: పిషిణిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకుడు పిన్నింటి సాయికుమార్



ఎచ్చెర్ల: లావేరు మండలం కొత్తకోటలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు



జి.సిగడాం: పెంట గ్రామంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేటలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ చిరంజీవి



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): నగరపరిధిలో జెండా ఎగురవేస్తున్న రామ్‌మనోహర్‌నాయుడు



శ్రీకాకుళం రూరల్: మండల పరిధిలో ప్రభుత్వ పనితీరును వివరిస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

రిసోర్స్‌సెంటర్లుగా గ్రంథాలయాలు



శ్రీకాకుళం న్యూకాలనీ: రిటైర్డ్ ప్రొఫెసర్ వలసయ్యను సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ సూర్యచంద్ర



శ్రీకాకుళం అర్బన్: గ్రంథాలయ కార్యదర్శి కుమార్‌రాజును సత్కరిస్తున్న చైర్‌పర్సన్ సువర్ణ

శ్రీకాకుళం న్యూకాలనీ: విద్యార్థులు గ్రంథాలయాన్ని రిసోర్స్ సెంటర్‌గా వాడుకుని విజ్ఞానాన్ని అందుపుచ్చుకోవాలని శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ (అటానమస్) కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్యచంద్రరావు తెలిపారు. కళాశాలలో గ్రంథాలయ విభాగం ఇన్‌చార్జ్ పి.లక్ష్మీప్రసన్న భారతి ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవ వేడుకలు మంగళవారంతో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా విశిష్ట అతిథి రిటైర్డ్ ప్రొఫెసర్ జి.వలసయ్యను సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పైడి శంకరనారాయణ, అకడమిక్ ఇన్‌చార్జి చింతాడ కృష్ణారావు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎస్.పద్మావతి, ఎల్.కృష్ణారావు, చిన్నారావు, జ్యోతిలక్ష్మి, అధ్యాపకులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్: 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జిల్లాలో విజయవంతం కావడంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి బి.కుమార్‌రాజు కీలక పాత్ర పోషించారని జిల్లా గ్రంథాలయ చైర్మన్ సువ్వారి సువర్ణ అన్నారు. మంగళవారం కుమార్‌రాజును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు సువ్వారి సత్యన్నారాయణ, గ్రంథాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు హక్కు నమోదుపై అవగాహన

రణస్థలం: యువతీ, యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఎచ్చెర్ల నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.పద్మావతి అన్నారు. ప్రత్యేక ఓటర్ల నమోదు సందర్భంగా తహసీల్దార్లు, బీఎల్‌ఓలు మండల కేంద్రంలో బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎచ్చెర్ల నియోజకవర్గంలోని 309 పోలింగ్ బూత్‌ల పరిధిలోని ఓటర్ల జాబితాలు సమగ్రంగా ఉండాలని బీఎల్‌ఓలకు ఆదేశించారు. ఒకే కుటుంబ సభ్యులు ఒకే ఇంటి నంబర్‌తో ఉండాలన్నారు. ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఓటర్ల చేర్పులు, మార్పులు, తొలగింపులపై సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. అన్ని పార్టీల నాయకుల అనుమతితో సమగ్ర ఓటర్ల జాబితా సిద్ధం చేస్తామని తెలిపారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, తహసీల్దార్లు సనపల కిరణ్ కుమార్, పప్పల వేణుగోపాల్, దీలిప్ చక్రవర్తి, టి.సత్యనారాయణ ఎన్నికల డీటీ జి.కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న ఎస్‌డీసీ పద్మావతి

ఆక్రమణల తొలగింపు



ఆక్రమణలు తొలగిస్తున్న రెవెన్యూ అధికారులు

రణస్థలం: మండలంలోని కోటపాలెం రెవెన్యూలో గల పోరంబోకులో ఉన్న ఆక్రమణలను తహసీల్దార్ సనపల కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం తొలగించారు. సర్వే నంబర్ 59–6లో ఐదెకరాల 63 సెంట్లలో కొంతమంది ఆక్రమణదారులు గత కొన్నేళ్లగా సాగుచేసుకుంటున్నారని తహసీల్దార్ తెలిపారు. ప్రభుత్వ అవసరాల నిమిత్తం ఈ స్థలాన్ని వినియోగించాల్సి ఉన్నందున ఎనిమిది నెలల క్రితం నోటీసులు జారీ చేశామన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల బందోబస్తు మధ్య ఆక్రమణలు తొలగించామన్నారు. ఈ స్థలాన్ని జగనన్న కాలనీకి కేటాయించి 29 మంది లబ్ధిదారులకు పట్టాలు మంజూరు చేశామన్నారు. జే.ఆర్.పురం ఎస్సై జి.రాజేష్, వీఆర్వోలు ఉన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



రిలే నిరాహార దీక్ష చేస్తున్న ఎన్‌ఎంయూ సభ్యులు

శ్రీకాకుళం అర్బన్: ఏపీఎస్ ఆర్టీసీ విజయనగరం జోన్ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఎన్‌ఎంయూ జోనల్ కమిటీ పిలుపు మేరకు బుధవారం శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో మంగళవారం రిలే నిరాహారదీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్‌ఎంయూ రాష్ట్ర కార్యదర్శి ఎస్.సిమ్మయ్య, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.ఆర్.కె.రావు, వై.అప్పయ్య, జోనల్ కమిటీ చీఫ్ అడ్వైజర్ కె.వి.ఆర్.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం

శ్రీకాకుళం క్రైమ్: నగరంలోని ఆర్టీసీ కాంప్లెక్సును అనుకొని ఆటోలు పార్కింగ్ చేసుకునేందు డిపో ప్రహరీ, జడ్జి బంగ్లా ఎదురుగా ఉన్న మురుగు కాలువల వెంబడి ఇనుప గ్రిల్స్‌ను ఆటో యూనియన్ సభ్యులు అమర్చారు. అనంతరం తాత్కాలిక ఆటోస్టాండును డీఎస్పీ ప్రసాదరావు మంగళవారం ప్రారంభించారు. ఒకేసారి పది ఆటోలు గ్రిల్స్‌పై నిలుపుకోవచ్చని, రహదారి మరమ్మతులు పూర్తయ్యేవరకు అందరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు గురుగుబిల్లి రామ్‌మోహన్‌నాయుడు, తమ్మినేని మధుసూదన్, శ్రీను, ట్రాఫిక్ ఎస్‌ఐ దొర, పీఆర్వో భాస్కర్ పాల్గొన్నారు.



ఆటోస్టాండ్ గ్రిల్స్‌ను పరిశీలిస్తున్న డీఎస్పీ

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఎచ్చెర్ల క్యాంపస్: చిలకపాలెంలోని 132 కేవీ సబ్‌స్టేషన్‌లో బుధవారం మరమ్మతులు చేపట్టనున్నారు. ఈ మేరకు విద్యుత్‌శాఖ ఈఈ సత్తారు బయ్యన్నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ధర్మవరం, కొయ్యాం సబ్ స్టేషన్ల పరిధిలో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. కొయ్యాం, కుప్పిలి, అజ్జరాం, బడివానిపేట, డి.మత్స్యలేశం, బొంతలకోడూరు, పొన్నాడ, భగీరథపురం పంచాయతీల పరిధిలోని గ్రామాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

లావేరు మండలంలో..

ఎచ్చెర్ల, లావేరు: ఎచ్చెర్ల మండలం చిలకపాలెంలోని 132/33 కేవీ సబ్‌స్టేషన్‌లో బుధవారం మెయింటెన్స్ పనులు చేపట్టనున్నారు. ఈ మేరకు లావేరు ఎలక్ట్రికల్ ఏఈ అప్పన్న మంగళవార ఒక ప్రకటనలో తెలిపారు. లావేరు మండలంలోని లోపెంట, కేఎస్ పాలెం, మురపాక, చిన్నమురపాక, పెదరావుపల్లి, లక్ష్మీపురం, చిన్నయ్యపేట తదితర గ్రామాలకు ఉదయం 10 నుంచి సాయంత్ర 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.